
# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 184 ఆదివారం 11 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5

## 'నిజాయితీకి ప్రతీక.. అరవింద్ కేజ్రీవాల్'

న్యూఢిల్లీ, (ఆగష్టు 10) : ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ త్వరలో జైలు నుంచి విడులవుతారని ఆ పార్టీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ఆశాభావం వ్యక్తం చేశారు. అరవింద్ కేజ్రీవాల్ నిజాయితీకి ప్రతీక అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. అలాంటి ఆయన్ని దెబ్బ తీసేందుకు సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను మోదీ వినియోగించుకుంటుందని ఆరోపించారు. అందులోభాగంగానే కేంద్రంలోని మోదీ సర్కార్.. ఆప్

మిగతా 2లో...



- గూగుల్ ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్
- పలు అంశాలపై అధికారులతో చర్చ

హైదరాబాద్,ఆగస్టు10 : అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు

## సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు

మిగతా 2లో...

## ఏపీలో రాష్ట్రపతి పాలన అసాధ్యం



న్యూఢిల్లీ, (ఆగష్టు 10) : ఏపీలో రాష్ట్రపతి పాలన అసాధ్యమని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశ్ రావు స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ జగన్ రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేయడం రాజకీయాల్లో ఓనమాలు తెలియవని భావన కలుగుతోందన్నారు. ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. దివంగత నేత, మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనకు భగవంతుడితో సమానమన్నారు. దయచేసి, ఇలాంటి డిమాండ్లు చేసి నవ్వుల పాలు కావొద్దని హితవుపలికారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో శిశుపాల, రావణాసుర వధ జరిగిందన్నారు. రెండు రాష్ట్రాల్లో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. మాజీ

మిగతా 2లో...



## కేటీఆర్‌ను రేవంత్ జైల్లో వేస్తారు

హైదరాబాద్, (ఆగష్టు 10) : "కేటీఆర్‌ను రేవంత్ రెడ్డి జైల్లో వేస్తారనే నమ్మకం ఉంది.. కేటీఆర్ చేసిన అరాచకాలు, అవినీతి అందరికీ తెలుసు. నాతో సహా బీజేపీ కార్యకర్తలను కేటీఆర్ హింసించిన, జైల్లో వేసిన తీరును ఎవరూ మర్చిపోలేదు. రేవంత్‌పై నమ్మకం పోయిన రోజు నుంచి కాంగ్రెస్‌తో జరగబోయేది యుద్ధమే. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటైనా బీజేపీ ధాటికి తట్టుకోలేనంతగా యుద్ధం చేస్తాం" అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌తో బీజేపీ చర్చలు ఫేక్ న్యూస్ అని అన్నారు. బీఆర్ఎస్ అవుట్ డేటెడ్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత బెయిల్‌కు, బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నించారు. సిసోడియాకు బెయిల్ వస్తే... బీజేపీకి సంబంధముందా అని నిలదీశారు. కోర్టు విషయాలను పార్టీతో ముడిపెట్టడం సరికాదన్నారు. నిజాయితీగా పనిచేసే ఐఏఎస్‌లకు నేటికీ పోస్టింగ్ ఇవ్వడం లేదన్నారు. బీఆర్ఎస్‌కు కొమ్ముకాసిన ఐఏఎస్‌లకే మళ్లీ మంచి పోస్టింగులిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు తేడా లేకుండా పోయిందన్నారు. అతి తక్కువ టైంలో ప్రజా వ్యతిరేకత

మిగతా 2లో...



## 12న నామినేషన్ వేస్తా..

విశాఖపట్నం, (ఆగష్టు 10) : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో వైసీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విశాఖలోని హెటల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీకి మాజీ మంత్రి కురసాల కన్నబాబు, వైసీపీ నేతలు, కార్పొరేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల


2లో

## మూడు లక్షల ఎకరాలు బీడు



కండలేరు ఆయకట్టు 2.20 లక్షల ఎకరాలు 2019 వరకు ఉండగా, గత ఐదేళ్లలో ఒక్క ఎకరానికి కూడా ఆయకట్టు పెరగలేదని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. గతేడాది రైతులు మూడు లక్షల ఎకరాల పొలాలను బీడుగా పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లస్కర్లకు జీతాలు లేవని, కాలువల్లో పూడికలు, బురద తీయలేదని చెప్పారు. జనవరిలో సర్వేపల్లిలో పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారని తన దగ్గర ఆధారాలు ఉన్నాయని చెప్పారు. గ్రామాల్లో పనులు చేశారో, లేదో రైతులనే అడగాలని కలెక్టర్‌ని కోరారు. రెండేళ్ల ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఆరు నెలలకి ఎందుకు తగ్గించారు? అని ప్రశ్నించారు. రైతుల ఊసురు పోసుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని మండిపడ్డారు. చెరువులో కట్టిన జగనన్న కాలనీల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని అన్నారు. రైతులను వేధించి, హింసించి, బాధించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సోమిరెడ్డి కోరారు.

## మహిళాభివృద్ధి కోసమే వక్ఫ్ బోర్డు చట్ట సవరణ



చెన్నై, (ఆగష్టు 10) : మహిళల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టిందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు, సినీ నటి ఖుష్బూ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ముస్లింలు తరతరాల నుంచి మతం పేరుతో ఆచరిస్తున్న 'ముత్తలాక్' పేరుతో మహిళలను బానిసలుగా చూశారని, ఏ వర్గంలో అయినా మహిళలు అభివృద్ధి చెందితేనే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ముత్తలాక్ చట్టాన్ని నిషేధించి, ముస్లిం మహిళలకు స్వేచ్ఛ కల్పించడంతో పాటు ఆస్తులపై సమాన హక్కు కూడా వర్తింపజేశారని తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటులో గురువారం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు కూడా ముస్లిం మతపెద్దలతో చర్చించిన తర్వాతే తీసుకొచ్చారని, అయితే ఈ బిల్లును ప్రతిపక్షాలు రాజకీయంగా పరిగణిస్తూ వ్యతిరేకించడం సరికాదని ఖుష్బూ పేర్కొన్నారు.



## పనులు చేయకుండా బిల్లుల వసూళ్లు

వైసీపీ ప్రభుత్వం సోమశిల హైలెవల్ కెనాల్ పనులను నిలిపివేసిందని మంత్రి నారాయణ తెలిపారు. శనివారం నాడు జెడ్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. జిల్లాలో అన్ని సమస్యలపై చర్చించామని అన్నారు. 1950 ఆయకట్టు ఆధారంగానే నీటి విడుదల జరుగుతుందని తెలిపారు. ఈ

మిగతా 2లో...

## సోమశిల ప్రాజెక్ట్ పనులపై వైసీపీని నిలదీసిన ఏపీ మంత్రులు



నెల్లూరు, (ఆగష్టు 10) : సోమశిల ప్రాజెక్ట్ హైలెవల్ కెనాల్ పనులను జగన్ ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రశ్నించారు. కాంట్రాక్టర్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయకుండా పారిపోయారని ఆరోపించారు. శనివారం నాడు జెడ్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మీడియాతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం సోమశిల పనులు చేయలేదు కాబట్టే, తాను ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని గుర్తుచేశారు. వైసీపీ

2లో

## తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటు

### పరిశీలిస్తామన్న మంత్రి రామ్మోహన్ నాయుడు

హైదరాబాద్,ఆగస్ట్10 : తెలంగాణలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటును పరిశీలిస్తామని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. విమానాశ్రయాల భద్రతలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రయాణికులు సైతం విమానాశ్రయాల్లో తనిఖీలు, భద్రత పట్ల అవగాహన కలిగి ఉండి.. భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. చంద్రబాబు హయాంలోనే శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బీజం పడిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. అప్పుడు ఇంత భూమి ఎందుకు కేటాయించారని పలువురు విమర్శలు చేశారన్నారు.. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఏవియేషన్ సెక్యూరిటీ కల్చర్ వీక్ నిర్వహించారు. కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని మొక్కలు నాటారు. తల్లిపేరు మీద మొక్క నాటాలన్న ప్రధాని మోడీ సూచనలతో ప్రతి ఒక్కొ మొక్కలు నాటాలని అన్నారు. అనంతరం మాట్లాడుతూ.. చంద్రబాబు దూరదృష్టితోనే శంషాబాద్ విమానాశ్రయానికి అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కేంద్రమంత్రి సూచించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఆదివారం 11 -08- 2024



# సంపాదకీయం

## కమ్యూనిస్టు చైనా గుట్టువిప్పిన 'నిప్పుకణాలు'!

'గతాన్ని ఎవరైతే నియంత్రిస్తారో వారే భవిష్యత్తునూ నియంత్రిస్తారు. వర్తమానాన్ని ఎవరైతే నియంత్రిస్తారో వారే గతాన్నీ నియంత్రిస్తారు'- జార్జి ఆర్వెల్ నవల '1984' లోని సుప్రసిద్ధ వాక్యాలవి. ఈ వ్యాఖ్యలు నియంత స్టాలిన్ కాలం నాటి రష్యాను ఉద్దేశించి చేసినవి. అయితే ఆర్వెల్ సుభాషితం పూర్తిగానో పాక్షికంగానో అధికార పక్షం, దాని అధినేత తమకు అనుకూలంగా ఉండే చరిత్ర కథనాలను వృద్ధులు, యువజనులుబీ స్త్రీ పురుషులుబీ ధనికులు, దరిద్రులు... జనాభాలో ప్రతి ఒక్కరిపై రుద్దేందుకు ప్రయత్నించే నిరంకుశ పాలనా వ్యవస్థలు అన్నిటికీ వర్తిస్తుంది. సాపేక్షంగా బహిరంగ సమాజం (ఓపెన్ సొసైటీ)లో పాలకులకు ఆమోదయోగ్యమయ్యే ఏ ఒక్క తరహా చరిత్రను మొత్తం ప్రజలు అందరిపై రుద్దలేరు. ఉదాహరణకు అమెరికాలో రిపబ్లికన్లు అధికారంలో ఉన్నప్పుడు జాతి సంబంధాలు ఎలా ఉండేవో, ఎలా ఉండాలో అన్న విషయమై తమ దృక్పథాన్ని రుద్దడానికి ప్రయత్నించవచ్చు. అయితే జాతి సంబంధిత పరిణామాలను భిన్నంగా అర్థం చేసుకున్నవారు ఆ కథనాన్ని తీవ్రంగా వ్యతిరేకించడం, సవాల్ చేయడం తప్పక జరుగుతుంది. భారత్ లాంటి లోపభూయిష్టమైన లేదా పాక్షిక ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా గతాన్ని గురించి ప్రభుత్వ ప్రాయోజిత దృక్పథాలు, కథనాలపై తీవ్ర చర్చలు జరుగుతాయి. ఉదాహరణకు హిందూ–ముస్లిం సంబంధాలపై స్వాభిప్రాయబద్ధమైన కథనాలను ప్రజలకు నివేదించేందుకు మోదీ ప్రభుత్వం తన శక్తియుక్తులు, వనరులు సమస్తాన్ని సంపూర్ణంగా ఉపయోగించుకున్నది. నవ భారతదేశ నిర్మాణానికి ప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ చేసిన అనుపమేయమైన కృషిని, ఆయన అనితరసాధ్యమైన సేవలను తక్కువ చేసేందుకు కూడా మోదీ సర్కార్ చాలా శ్రద్ధగా నిరంతరం పని చేసింది. అయినప్పటికీ ప్రభుత్వ వైఖరిని అంగీకరించని, నిర్ద్వంద్వంగా తిరస్కరించే వెబ్‌సైట్‌లు, ప్రచురణ సంస్థలు, యూట్యూబ్ చానెల్స్, వార్తాపత్రికలు ఎన్నో ఉన్నాయి. ఆ చారిత్రక అంశాలను భిన్నంగా అవగాహన చేసుకున్నవారు ప్రభుత్వ వాదనలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడిస్తున్నారు. ఈ స్వతంత్ర ఆలోచనాశీలురను అదుపు చేసే లక్ష్యంతోనే మోదీ ప్రభుత్వం ఒక కొత్త 'బ్రాడ్ కాస్టింగ్ బిల్లు'ను తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. ఎలా ఆలోచించాలి, ఎలా ఆలోచించకూడదు అంటూ ప్రజల ఆలోచనలను నియంత్రించడంలో చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి)కి సాటిరాగల సంస్థ మరేదీ మన కాలంలో లేదనడం సత్యదూరం కాదు. చైనా గతం, వర్తమానం, భవిష్యత్తు విషయమై చారిత్రక కథనాలు ఎలా ఉండాలన్న దానిపై సిపిసి నాలుగు నిర్దేశాలు చేసింది. అవి: 1) కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడూ సరైన విధంగానే వ్యవహరిస్తుంది, తప్పు చేయదు. నాయకుడు (ఒకప్పుడు మావో, ఇప్పుడు జిన్‌పింగ్) సదా సబబుగా, నిర్దుష్టంగా, అమోఘంగా వ్యవహరిస్తారుబీ 2) పార్టీ కార్యకర్తలు, అధికారులు, మరీ ముఖ్యంగా మహానాయకుడు రేయింబవళ్లు, ఆరు రుతువులూ చైనా సర్వతోముఖ అభివృద్ధికి అవిరామంగా పనిచేస్తుంటారు. ప్రజలకు సుఖసంతోషాలు సమకూర్చడం, జాతిని సర్వశక్తిమంతం చేయడమే ధ్యేయంగా వారి కార్యకలాపాలు సాగుతాయిబీ 3) పార్టీని దాని విధానాలను, ఆచరణలను విమర్శించేవారు జాతి శత్రువులు, విదేశాల ప్రోద్బలంతోనే వారు ఆ విమర్శలకు పాల్పడుతున్నారు. 4) ఆ విమర్శలను పార్టీ దృఢంగా, సత్వరమే ఖండించి, విమర్శకులను తొలగించని పక్షంలో 1949లో కమ్యూనిస్టులు, అధికారానికి రాకముందు ఉన్న అల్లకల్లోల పరిస్థితులు పునరావృతమవుతాయి. విభజనలు, అంతర్యుద్ధంతో దేశం అతలాకుతలమవుతుంది. పాశ్చాత్య దేశాల దుష్ట ప్రభావంలోకి మళ్లీ వెళుతుంది.

## 12న నామినేషన్ వేస్తా..

నేపథ్యంలో కార్పొరేటర్లతో సమావేశం అయ్యామని 12వ తేదీన నామినేషన్ వేస్తానని చెప్పారు. ఈ క్రమంలో అందరి సహకారం కావాలని కోరుతున్నానన్నారు.

మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ..

ఈ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కార్పొరేటర్లతో సమావేశం అయ్యామని, కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసిన వైసీపీదే విజయమని కన్నబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. తమకు సంఖ్యా బలం ఉన్నా పోటీకి రావడం వెనుక ఉన్న అంతర్యాం అర్థం కావడం లేదన్నారు. ఎవ్వరు ఎవరి కోసం గేట్లు తెరిచారో 2019 ఏన్నికల్లో చుసామన్నారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు చేసిన వైసీపీకి విజయం ఖాయమన్నారు. బోత్స సత్యనారాయణ స్థానికేతరుడు అంటే మరి ఇక్కడ గెలిచిన సీఎం రమేష్ ఎక్కడి వారని కురసాల కన్నబాబు ప్రశ్నించారు.

## కేటీఆర్‌ను రేవంత్ జైల్లో వేస్తారు

చూరగొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సే అని వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ అని స్పష్టం చేశారు. పంచాయతీలకు నిధులిచ్చే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి లేదన్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు కూడా ప్రోత్సహక నిధులివ్వడం లేదన్నారు. కేంద్ర నిధులతోనే పంచాయతీలు నడుస్తు న్నాయన్నారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీలే మా బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పుకొ చ్చారు. ఏ పార్టీ గెలిస్తే పంచాయతీలు అభివృద్ధి అవుతాయనే గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలన్నారు. పంచాయతీలకు కేంద్రమే నిధులిస్తోందని హరీష్‌రావు ఇప్పటికైనా చెప్పడం శుభ పరిణామమన్నారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూములు కొనుగోలు దందా బాధ్యతను కాంగ్రెస్ నేతకు అప్పగించిందన్నారు. తమ్ముడి కోసమే రేవంత్ రెడ్డి అమెరికా వెళ్లారనడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు చేసేటప్పుడు హుందాగా వ్యవహరించాలని హితవుపలికారు. కాంగ్రెస్‌లో లుకలుకలు మొదలైనయన్నారు. ఇతర పార్టీలను చీల్చి లాభం పొందాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు ఐదేళ్ల తీర్పు ఇచ్చారని.. ఐదేళ్లు అధికారాన్ని ఉంచుకుంటారా? వదులుకుంటారా? అనేది ప్రభుత్వ తీరుపై ఆధారపడి ఉందన్నారు. "పాతబస్తీలో రోహింగ్యాలున్న మాట వాస్తవమే కదా... ఆనాడు డిప్యూటీ సీఎం మహమూద్ అలీయే రిబ్బన్ కటింగ్ చేశారు కదా? అసదుద్దీన్ ఒవైసీ.. ఎన్ని వక్ఫ్ బోర్డు భూములను కాపాడారో సమాధానం చెప్పాలి. ఒకచోట ఊరు ఊరంతా వక్ఫ్ బోర్డు భూములేనని చెప్పడం ఎంత వరకు న్యాయం? వక్ఫ్ బోర్డు భూముల కు సంబంధించి ఎంత మంది పేద ముస్లింలకు ఇచ్చారో చెప్పగలరా? ప్రైవేట్ భూములు కూడా చాలా చోట్ల వక్ఫ్ బోర్డులో ఉన్నాయి... పూర్తి విచారణ చేస్తే వివరాలు బయటకొస్తాయి. గతంలో వక్ఫ్ బోర్డు భూములను కాంగ్రెస్, ఎంఐఎం నేతలు చాలా చోట్ల కబ్జా చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందితే... వాస్తవాలన్నీ బయటకు వస్తాయి. నేను అందరి మనిషిని కొందరు కాదనుకుంటే నేనేం చేయగలను. పార్టీకి, శాసనసభ్యులకు మధ్య గ్యాప్ ఉందనేది సరికాదు. నా పార్లమెంట్ పరిధిలో 80 శాతానికిపైగా ఓట్లు నమోదు చేయించిన పోలింగ్ బూత్ కమిటీలను త్వరలోనే సన్మానిస్తా. రాష్ట్ర అధక్ష మార్పు జాతీయ అధ్యక్షులు నడ్డా చూసుకుంటారు. హైకమాండ్ నిర్ణయమే మాకు శిరోధార్యం" అని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## 'నిజాయితీకి ప్రతీక.. అరవింద్ కేజ్రీవాల్'

నేతలపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపుతుందని ఆయన మండిపడ్డారు.

పార్టీ శ్రేణుతో సిసోడియా భేటీ.. రాజ్‌ఘాట్‌కు వెళ్లి..శనివారం న్యూఢిల్లీలోని ఆప్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో మనీశ్ సిసోడియా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు పార్టీ కార్యకర్తరలే తమకు నిజమైన బలమన్నారు.

తనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం.. నియంత పాలనకు చెంప పెట్టు అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన బెయిల్‌పై వాదనలు కొనసాగించిన తన తరఫు న్యాయవాది అభిషేక్ సింగ్ మను సింఘ్వీపై ప్రశంసల వర్షం కురిపించారు. అంతకుముందు న్యూఢిల్లీ రాజ్‌ఘాట్‌లోని మహాత్మ గాంధీ సమాధిని మనీశ్ సిసోడియా సందర్శించి.. ఘనంగా నివాళులర్పించారు.

అలాగే కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ దేవాలయాన్ని సైతం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆశీస్సులు అందుకున్నారు.

## అమెరికాలో మరో యూనివర్సిటీతో సీఎం రేవంత్ ఒప్పందం

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. మరిన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. భారీ పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి అమెరికా టూర్ సక్సెస్‌గా కొనసాగుతోంది. యూఎస్‌లోని ప్రముఖ కంపెనీల అధినేతలు, ప్రతినిధులతో రేవంత్ బృందం వరుసగా సమావేశాలు నిర్వహిస్తూ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. తాజాగా.. కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ముందుకు వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శనివారం నాడు స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీని సందర్శించింది. స్టాన్ ఫోర్డ్ బైర్స్ సెంటర్ ఫర్ బయోడిజైన్ విభాగంలోని సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా హెల్త్ కేర్‌లో కొత్త ఆవిష్కరణలు, విద్య, నైపుణ్య అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, న్యూ లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీలో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రభుత్వం వారిని ఆహ్వానించింది. పరస్పరం అధునాతన పరిజ్ఞానాన్ని పంచుకునే కార్యక్రమాలతో పాటు ఉమ్మడిగా పరిశోధనలు నిర్వహించాలనే అభిప్రాయాలు ఈ సమావేశంలో వ్యక్తమయ్యాయి.

## సోమశిల ప్రాజెక్ట్ పనులపై వైసీపీని నిలదీసిన ఏపీ

ప్రభుత్వంలో చాలా పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని అన్నారు. ఎమ్మెల్యేలతో కలసి స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ముందుకు వస్తే, ఆ పనులను పూర్తి చేయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో 80 శాతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమేనని వెల్లడించారు. సోమశిలకు వరద వచ్చి సోమేశ్వర ఆలయం కొట్టుకు పోతే, వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు.

**వలంటరీ వ్యవస్థతో పనిలేకుండానే ఫించన్లు...**

అభివృద్ధి, పనులు చేసిన వారిని ప్రజలు మరచిపోరని అన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు పట్టం కడతారని అనడానికి తానే నిదర్శనమని గుర్తుచేశారు. పెన్షన్ల పంపిణీ వలంటరీ వ్యవస్థ ఉంటేనే సాధ్యమవుతుందని జగన్ ప్రభుత్వంలో చెప్పారని.. కానీ కూటమి ప్రభుత్వంలో వలంటరీ వ్యవస్థతో పనిలేకుండానే ఫించన్లు పంపిణీ చేసి చూపించామని గుర్తుచేశారు. సినరీస్ సెస్‌ను బలోపేతం చేసి స్థానిక సంస్థలకు నిధులు వచ్చేలా చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి చంద్రబాబు చర్యలు తీసుకుంటు న్నారని వివరించారు. వచ్చే ఐఏబీ సమావేశంలోపు పూర్తి స్థాయిలో ఆయకట్టు వివరాలు సేకరిస్తామని తెలిపారు. పోలవరాన్ని త్వరలో పూర్తి చేసి ఏపీని సస్యశ్యామలం చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో అన్నమయ్య డ్యామ్, సోమశిల డ్యామ్ కింది భాగాలు కొట్టుకుపోతే దిక్కులేకుండా పోయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు ఇంకా రెండున్నారేళ్లు సమయం ఉందని రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తామని మంత్రి ఆనం రామానారాయణ రెడ్డి వెల్లడించారు.

## ఏపీలో రాష్ట్రపతి పాలన అసాధ్యం

ఎమ్మెల్యేగా మర్యాదపూర్వకంగా సీఎం చంద్రబాబు నాయుడిని ఇటీవల కలిశానన్నారు. ఏమీ ఆశించి కలవలేదని.. ఎలాంటి రాజకీయ పదవులు తీసుకునేది లేదని స్పష్టం చేశారు. "నేను సి.ఆర్ ఫౌండేషన్ వారి "వృద్ధాశ్రమం" (ఓల్డ్ ఏజ్ హోమ్)లో ఉంటున్నాను.. నేను చనిపోయేంత వరకు వృద్ధాశ్రమంలోనే ఉంటాను. నేను ఒక రాజకీయ విశ్లేషకుడిని మాత్రమే" అని గోనెప్రకాష్ రావు పేర్కొన్నారు.

## పనులు చేయకుండా బిల్లుల వసూళ్లు


సమస్యను త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో స్టిల్ తీయకుండానే బిల్లులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని.. వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

## ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

### - ములకలపల్లిలో సీతారామ ప్రాజెక్టు 2వ,3వ పంపు హౌజ్ ట్రయిల్ రన్
### - వైరాలో సీఎం సభాస్థలి పరిశీలన
### - హాజరుకానున్న మంత్రులు ఉత్తమ్, తుమ్మల



ఖమ్మం, **తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఉదయం 10.30గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం పూసుగూడెంలో, కమలాపురంలో సీతారామ ప్రాజెక్టు 2వ, 3వ పంపు హౌజ్ ట్రయల్ రన్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి వైరా పర్యటన సందర్భంగా సభాస్థలిని పరిశీలించి ఏర్పాట్లవివరాలను ప్రెస్ మీట్ ద్వారా మీడియాకు వెల్లడిస్తారని తెలిపారు. అనంతరం మంత్రి పొంగులేటి సాయంత్రం నాలుగు గంటలకు కూసుమంచిలోనిక్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలు హెడ్ మాస్టర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారన్నారు.అనంతరం కూసుమంచి,ఖమ్మంలో పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొంటారని దయాకర్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గురు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# మానవత్వం చాటుకున్న తూడి బ్రదర్స్

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: పెద్దమందడి గ్రామంలో నిరుపేద కుటుంబంనికి చెందిన మోత్కల చెన్నయ్య మృతి చెందడం జరిగింది. ఇట్టి సమాచారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి బ్రదర్ పెద్దమందడి కాంగ్రెస్ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి గారికి సమాచారం తెలుపగా ,వెంటనే స్పందించి వారి కుటుంబగానికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ 5,000/-రూపాయలు దాన సంస్కాలకు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది .కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామిగారు , పుల్లన్న యాదవ్ గారు మరియు మాజి స్కూల్ చైర్మన్ సూర్య రవి గారు మరియు మాజీ ఎంపీటీసీ బుచ్చన్న మరియునందిమల్ల కురుమన్న పూషన్న యాదవ్ టిఎంఆర్ నాయకులు ఎస్ రాఘవేందర్ గట్టు రాజశేఖర్ బోయ స్వామి నీలం రవి సాయి బాబు హనుమంతు కేశవులు గారు కృష్ణయ్య గారు రాధాక్రిష్ణ అవుల రాజు రమేష్ బాబు వెంకటేష్ విష్ణు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి ద్వారా ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఆర్థిక సహాయాన్ని అందుకున్న కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మెగా రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## -మానవత్వం చాటిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన దయ్యాల వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి మానవత్వంతో స్పందించి మృతురాలి కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి ద్వారా అందజేయడం జరిగింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలచంద్రయ్య, సీనియర్ నాయకులు డి .ఎస్ మహేష్ , దయ్యాల శేఖర్, దయ్యాల రమేష్, వడ్డే శేఖర్, పట్నం సత్యన్న, కుమ్మరి కొండన్న, చందు, నాగభూషణ్, కానాపురం మన్నెం, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ సతీష్ కుమారుడి జన్మదిన వేడుకలకు హాజరైన జిల్లా నాయకులు



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:పెద్దమందడి మండలం బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ సతీష్ కుమారుడు సూర్య మొదటి పుట్టినరోజు వేడుకలు కొత్తకోట ఆర్కే రెడ్డి గార్డెన్స్ లో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలకు బిజెపి జిల్లా నాయకులు హాజరై మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్న సూర్య ను ఆశీర్వదించారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి,జింకల కృష్ణయ్య, ముదిరాజ్ స్వాసైటీ సభ్యులు, కె.రఘుపతి రెడ్డి మాజీ జెడ్పిటిసి పెద్దమందడి, ఆర్.శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుత సర్పంచ్ వెలటూరు, మాజీ సర్పంచ్ కుర్వ బాలచంద్రయ్య, సి. వెంకటేష్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సి. వెంకటయ్య, ఈశ్వర్ రెడ్డి, దిండు శేఖర్, దిండు రవి, రామ్ రెడ్డి, సోలిపూర్ ఉప సర్పంచ్, అశ్విని రాధమ్మ బీజేపీ జిల్లా మహిళా మోక్ష అధ్యక్షురాలు, వేణు యాదవ్ తెరాస మండల అధ్యక్షులు, శివ ఘనపూర్ మండల ప్రధాన కార్యదర్శి, బుడ్డన్న, బాబన్న బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ప్రతిపాదిత ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధం

## - విలువైన వక్ఫ్ భూములను కార్పొరేట్ సంస్థలు, పెత్తందారి వ్యవస్థలకు కట్టబెట్టేందుకు మోడీ, షా ల కుట్ర




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : వక్ఫ్ ప్రతిపాదిత ముసాయిదా బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ఇది కార్పొరేట్ సంస్థలు, పెత్తందారి వ్యవస్థలకు కట్టబెట్టేందుకు సానుకూలంగా వ్యవహరిస్తూ ఎన్.డి.ఏ భాగస్వామ్య పేరుతో మోడీ, అమిత్ షా లు కుట్ర చేస్తున్నారని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్, ప్రముఖ విద్యావేత్త, న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ లు అన్నారు. ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ముంబైలోని 'ఆల్టమౌంట్' రోడ్ లో విలాసవంతమైన "యాంటీ ల భవనం" ముఖేష్ అంబానీ సొంత ఇల్లు. అది గతంలో అనాధ ఆశ్రమానికి ఒక ముస్లిం అల్లా పేరుతో దానం చేసినటువంటి వక్ఫ్ భూమి. అది మహారాష్ట్ర ప్రభుత్వం గెజిట్ లో నమోదు గావించబడి ఉంది. దానిని ధారాదత్తం చేసేవిధంగా ఎన్ఓసి ఇచ్చేందుకు వక్ఫ్ భూమి నిబంధనల ప్రకారం 9మంది సభ్యులలో 2/3 వంతు ఉండాలి. ఆరుగురు సభ్యుల ఒప్పందం ఉండాలి కానీ 5గురు సభ్యులు ఉండడం వలన ధారాదత్తం జరగదని వక్ఫ్ ప్రతిపాదిత ముసాయిదా బిల్లును అక్రమ పద్ధతిలో అమలుచేసేందుకు మోడీ, అమిత్ షా లు కుట్ర చేస్తున్నారని, దీనిని ముస్లింలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదులోని వక్ఫ్ బోర్డుకు సంబంధించిన 450 ఎకరాల విస్తీర్ణ భూమిని 'ల్యాంకో సంస్థ' ఆక్రమణ చేసి సంస్థను నెలకొల్పే విధంగా ప్రయత్నం చేస్తున్న తరుణంలో నాటి రాష్ట్రం వక్ఫ్ బోర్డు న్యాయస్థానాలను ఆశ్రయించి ఆ భూమి వాళ్లకు చెందకుండా చేసిన విషయం విధితమే. ఈ విషయంలో సుప్రీంకోర్టులో లగడపాటికి చెంపపెట్టు అయిందన్నారు. అదేవిధంగా రామోజీ ఫిలిం సిటీలో 300 నుండి 700 ఎకరాల వరకు వక్ఫ్ భూమి ఉంది. ఈ విషయాన్ని నాటి సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చిన తరువాత కబ్జా కాబడిన వక్ఫ్ భూములను ముస్లింలకు ఇప్పించే బాధ్యత నాదే అని, నాగళ్లతో దున్నుతానని తర్వాత కార్పొరేట్ పెద్దలకు కొమ్ముకాసి మోసం చేశాడని ఆరోపించారు. ఇది ఇప్పటికీ పెద్దందారి వ్యవస్థ కోరల్లోనే చిక్కుకొని ఉందన్నారు. ముస్లింల విలువైన వక్ఫ్ భూములను కార్పొరేట్ సంస్థలకు ధారాధత్వం చేసే ఇలాంటి ముసాయిదా బిల్లులను అన్ని మతాలవారు వ్యతిరేకించాలని ఈ సందర్భంగా కోరారు. వందలాది సంవత్సరాల కాలం నుండి ఐక్యమత్యంతో జీవిస్తున్న హిందూ- ముస్లిం సోదరుల మధ్య మత విబేధాలను సృష్టించడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్ లు ఇలాంటి ప్రణాళికను రచిస్తుంటారని విమర్శించారు. దేశంలోని మొత్తం 18 కోట్ల ముస్లిం మైనార్టీల వక్ఫ్ భూముల కోసం దేశ స్థాయిలో ఉద్యమిస్తారని వారికి 100 కోట్ల హిందువులు కూడా అండదండలు ఉంటాయని స్పష్టం చేశారు. అలాగే భవిష్యత్తులో హిందువులకు సంబంధించిన దేవుడు మాన్యాల విషయంలో పాలకులు ఇదేవిధంగా ప్రవర్తిస్తే ముస్లింలు వారికి సపోర్ట్ గా నిలుస్తారని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముస్లిం మైనార్టి ఇంటలెక్చవల్ ఫోరం నేతలు, ముస్లిం మైనారిటీ నాయకులు, ఎంపీజే ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం, ఆబిద్ అలి, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎన్.ఆర్.ఐ మహమ్మద్ అబ్దుల్ అజీమ్, ఎహ్ సాన్, ముస్తఖీమ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా కృషి చేయాలి

## -పోలీస్ కమిషనర్



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కోర్టు డ్యూటీ అధికారులు సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోనిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... నేరస్తులకు శిక్షలు పడటంలో కోర్టు డ్యూటీ అధికారుల పాత్ర కీలకమని అన్నారు.నేరస్తులను కట్టడి చేయాలంటే సరైన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, సాంకేతిక, వైద్యపరమైన ఆధారాలను సేకరించి సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించాలన్నారు.ఎప్పటికప్పుడు సీసీ నంబర్లు పొందేలా చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా చూడాలన్నారు. కోర్టులో చార్జిషీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేలా సమన్వయంతో పని చేయాలని తద్వారా నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయాన్ని నేరాస్థులకు కల్పించాలన్నారు. కోర్టు విధులకు సంబంధించి పక్కా కార్యాచరణ ప్రణాళికను అవలంబించాలని, సాక్షులను, నింధితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలన్నారు. కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసులు, కోర్టు క్యాలండర్, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. ప్రాసిక్యూషన్లో భాగంగా కోర్టు వారు జారీ చేసిన నాన్బేయిలేబుల్ వారెంటులను క్రమం తప్పకుండా అమలు పరిచి కేసుల్లో నిందుతులను దోషులుగా నిరూపించాలని పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి పాల్గొన్నారు.



# యుగంధర్ రెడ్డి కి జర్నలిస్టుల ఘన నివాళి

కాజీపేట తెలంగాణ ముచ్చట్లు :నగరంలో ఆత్మహత్య చేసుకున్న సీనియర్ జర్నలిస్ట్ యుగంధర్ రెడ్డి, అతని కూతురు అధ్య రెడ్డి కి కాజీపేట చౌరస్తాలో శనివారం జర్నలిస్టులు ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ కాజీపేట మీడియా పాయింట్ ఆధ్వర్యంలో చౌరస్తా లో పట్టణ జర్నలిస్టులు చిత్రపటానికి పూల మాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రవికుమార్ మాట్లాడుతూ నగరంలో శుక్రవారం సాయంత్రం సీనియర్ జర్నలిస్టు యుగంధర్ రెడ్డి, తన కూతురు ఆధ్యారెడ్డి తో కలిసి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అన్నారు. యుగంధర్ రెడ్డి వార్తలు సేకరించడంలో ముందుండే వాడన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దండిగం రవిందర్ , కొలిపాక కుమారస్వామి, అలువాల నరేందర్, మట్టెడ సదానందం, శ్యాంసుందర్, అచ్యుత్ కుమార్, శ్రీను, రంజిత్, శివకుమార్, సుదర్శన్, శ్రీహరి, గిరి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నా భర్తను నాకు అప్పగించండి

- పెళ్లయిన 6 నెలలకి ఎడబాటు
- అదనపు కట్నం కోసం ఫోన్లో బెదిరింపులు
- పోలీసులు కౌన్సిలింగ్ పేరుతో కాలయాపన




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకుని 6 నెలలకి పరారీలో ఉంటూ అదనపుకట్నం కోసం ఫోన్లో వేధిస్తున్న నా భర్తను నాకు అప్పగించమని ఓ మహిళ తన ఆవేదనను విలేకరుల ముందు వెల్లబుచ్చింది. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలు మాట్లాడుతూ... మాది కరీంనగర్ జిల్లా, మానుకొండూరు మండలం, అన్నారం గ్రామానికి చెందిన పూదరి నాగేశ్వరరావు కూతురును. నన్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండలం, జడలచింత గ్రామానికి చెందిన కళ్లెం నరసింహారావు కుమారుడు కళ్లెం సునీల్ తో డిసెంబర్ 8, 2023న కుల పెద్దల సమక్షంలో పెళ్లి చేశారు. పెళ్లయిన నెల రోజుల నుండి అదనపుకట్నం కోసం వేధింపులు మొదలుపెట్టి ఇతర మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని 6 నెలలకే బయటకు వెళ్లిపోయి ఫోన్లో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించింది. పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కౌన్సిలింగ్ పేరుతో తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. మా వివాహం ఖమ్మంలోని ఐఎంఏ హాల్లో జరిగిందని, నా భర్త కూడా ఖమ్మంలోనే ఉంటున్నాడని ఆరోపించింది. జిల్లా అధికారులు స్పందించి నా భర్తను నాకు అప్పగించి న్యాయం చేయాలని వేడుకుంది. ఈ విలేకరుల సమావేశంలో తల్లి పూదరి రమ, మేనమామ గాలి రాము, మేనత్త గాలి రేవతి, పెదనాన్న కోసూరి వీరబాబు, అన్నయ్య మరీదు గోపి పాల్గొన్నారు.

# మువ్వా పద్మావతి మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు : ప్రముఖ సాహితీవేత్త మువ్వా శ్రీనివాసరావు తల్లి మువ్వా పద్మావతి మృతికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతాపం ప్రకటించారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఆదివారం 11 -08- 2024





# మైసమ్మతల్లి దేవాలయంలో ఈ నెల 11 వ తేదీన బోనాల పండుగ

భద్రాద్రి కొత్తగూడెం, **తెలంగాణ ముచ్చట్లు :** పాత పాల్వంచ గడియకట్టలోని మైసమ్మతల్లి దేవాలయంలో ఈ నెల 11 వ తేదీన బోనాల ఉత్సవం జరుపుతున్నట్లు డి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. దేవాలయంలో శనివారం జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసము మొదటి ఆదివారం బోనాల ఉత్సవాలు జరపడం ఆనవాయితీ అని అన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, గడదాసు వెంకట్, రౌతు మల్లేష్, బర్లపాపారావు, అగ్నిమండల భాస్కర్, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, వెలువేంటి సుబ్రహ్మణ్యం, కొండపల్లి నాగరాజు, భూపల్లి మధు, కోరుకొండ చంద్రశేఖర్, పెనుగొండ వినయ్‌లి, తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ మేనేజర్ కార్యాలయం పనులను పర్యవేక్షించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు



భద్రాద్రి కొత్తగూడెం, **తెలంగాణ ముచ్చట్లు :** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు నూతనంగా త్రీ ఇంక్లైన్, రెస్క్యూ స్టేషన్ వద్ద నిర్మిస్తున్న జనరల్ మేనేజర్ కార్యాలయం, ఏరియా వర్క్ షాప్ లలో జరుగుచున్న సివిల్ పనులను సంబంధిత అధికారులతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్.ఓ.టు జిఎం జీవి.కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, అధికారులు టి. శ్రీకాంత్, అనిల్, శంకర్, ఎం. మురళి, కే శేషశ్రీ, వి.శ్రీనివాసరావు, సివిల్ సూపర్వైజర్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ కాలనీలో పర్యటించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, **తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక కార్పొరేటర్ విజ్ఞప్తి మేరకు ప్రజలకు కావాల్సిన అవసరాలు నిమిత్తం సిసి డ్రైన్ సిసి రోడ్లు మరియు ప్రాథమిక పాఠశాల కొరకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఆట్టి అవసరాలకు మంత్రిగారు 4 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ కమిషనర్ అగస్త్య మేయర్ పూనుకొల్లు నీరజ ఈ కృష్ణలాల్ స్థానిక కార్పొరేటర్లు సైదులు ,వెంకటేశ్వర్లు, ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆగస్టు 13న చలో హైదరాబాద్

## - ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీ
## - 30 ఏళ్ల మాదిగల పోరాటం ఫలించింది
## - ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు




వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: హైదరాబాదులో ఆగస్టు 13న ఎమ్మార్పీఎస్ మాదిగ విద్యార్థులు ఉద్యోగులు భారీగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులతో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనుబంధ సంఘాల నాయకులు గంధం గట్టయ్య మాట్లాడుతూ.. గంధం గట్టయ్య మాదిగ 30సం" రాలా న్యాయమైన దండోరా ఉద్యమం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై భారత అత్యున్నత న్యాయస్థానం ఏడుగురు సభ్యులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణను సమర్థిస్తూ ఆయా రాష్ట్రాలకు రిజర్వేషన్లు వర్గీకరణ చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు న్యాయం గెలిచిందని అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ గారి నాయకత్వంలో చేసిన పోరాటానికి ఎమ్మార్పీఎస్ పోరాటంలో న్యాయం వుందని ఆధారాలతో సహా చూసిన భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ మాదిగల 30 ఏళ్ల పోరాటం ఫలించినందుకు... అందుకు కృషి చేసిన కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులను పెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి మరియు నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణతో మాదిగ మరియు 57 ఉపకులాలు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సంక్షేమ పథకాల్లో సమాన వాటా దక్కుతుందని అని అన్నారు.. ఇంతటి మహోత్తర పోరాటానికి నాయకత్వం వహించిన మందకృష్ణమాదిగ గారికి వనపర్తి జిల్లా కమిటీ పక్షాన మరొక్కసారి ఉద్యమ వందనాలు తెలిపారు... దండోరా ఉద్యమం 30 ఏళ్లు అవిశ్రాంతంగా పోరాటం చేసి ఈ విజయాన్ని సాధించినందుకు గాను ఆగస్టు 13న హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ విజయోత్సవ ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా వనపర్తి జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొలకపల్లి పరశరాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు నరసింహా మాదిగ మాజీ ఉప సర్పంచ్‌వడ్డేమన్ రవి మాదిగ, నాగరాజు మాదిగ ,యాదగిరి మాదిగ ,శ్రీనివాస్ నాయుడు గంధం చంద్రయ్య మాదిగ కుశ కుమార్ గంధం రాజు మాదిగ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన మంత్రి జూపల్లి..

## - కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం... మంత్రి, ఎమ్మెల్యే
## - కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వర స్వామి ముఖద్వారా కార్యక్రమం
## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి



తలకొండపల్లి, **తెలంగాణ ముచ్చట్లు :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గేటు వద్ద శ్రీ వెంకటేశ్వర స్వామి ముఖ ద్వారానీ డోకూరి రాంరెడ్డి జ్ఞాపకార్థం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వారి కుమారుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి నిర్మించారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ. సాంస్కృతిక పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, డోకుడు ప్రభాకర్ రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ప్రారంభించారు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వేద బ్రాహ్మణులు పూర్ణహుతి తో మంత్రికి స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని సమస్యలపై నాయకులు మంత్రికి విన్నవించడం జరిగింది. మండల పరిధిలో ఉన్న వివిధ గ్రామాలకు రోడ్డు సమస్యలు, తలకొండపల్లి, మిడ్జిల్ వరకు ఉన్న నాలుగు బ్రిడ్జిలు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యను తొందరగా తీర్చాలని, మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో రోడ్డు సరిగా లేక ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. పడకల్ గేట్ నుండి ఎక్స్ రోడ్ వరకు ఫారెస్ట్ దగ్గర ఆగిపోయిన రోడ్డును పూర్తిగా నిర్మించాలని మంత్రికి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు విన్నవించడం జరిగింది. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు,శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లట్టుపల్లి రాజ్ కుమార్ రెడ్డి. నాయకులు బాలాజీ సింగ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి వివిధ పార్టీల నాయకులు, స్థానిక మాజీ సర్పంచు లు, ఎంపిటిసిలు, వాటి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# తుంకుంటలో ఘనంగా నాగుల పంచమి పుట్టలో పాలు పోసిన మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్ యాదవ్ దంపతులు

శామీర్ పేట, **తెలంగాణ ముచ్చట్లు :** తుంకుంట మున్సిపల్ పరిధిలోని కట్ట మైసమ్మ దేవాలయ సమీపంలో నాగుల పంచమి పురస్కరించుకొని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఉదయం నుండి ఆలయాలకు భక్తులు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంకుంట కట్టమైసమ్మ ఆలయం వద్ద శామీర్ పేట మాజీ ఎంపీపీ బొల్లబోయిన చేంద్ర శేఖర్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు నాగుల పంచమి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి సంవత్సరం నాగుల పంచమి రోజున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు ఆలయ ప్రాంగణంలో పుట్టలో పాలు పోయడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. నాగుల పంచమి రోజున పుట్టలో పాలు పోయడం ద్వారా నాగ దోషాలు తొలుగుతాయని సంతానం లేని వారికి సంతానం కలుగుతుందని, వివాహం కాని వారికి వివాహం అవుతుందని అన్నారు.

# లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి జిల్లా శంషాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన దేశాపగ యాదగిరి సన్నాఫ్ దేశపగా పెద్ద బాలయ్యకి సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి మంజూరు అయిన 1,24,000/- చెక్ ను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఆయన నివాసంలో చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు దేశాపగా యాదగిరి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి ,నిరటి రాజ్ ముదిరాజు,గ్రామ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్ర రెడ్డి, నిరటి రాజ్ ముదిరాజ్,చిన్న గోల్కొండ సొసైట్ బ్యాంకు చైర్మన్ బి. దావణాకర్ గౌడ్,ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్, యాపచెట్టు యాదగిరి,దేవుళ్ళ పల్లి శ్రీనివాస్,నక్క కుమార్,దేశాపగా భిక్షపతి తదిరలు పాల్గొన్నారు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com